

# ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి

గురువారం | 10 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 4


## గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులకు సంరక్షకులతో సమావేశం

### సూపర్వైజర్ పద్మ.. అంగన్వాడి కేంద్రాల్లో పోషన్ పక్వాడ్



ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఏప్రిల్ 09 గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు సంరక్షకులతో కమ్యూనిటీ సమావేశాన్ని సూపర్వైజర్ పద్మ సమావేశం నిర్వహించారు. పిట్లం మండలంలోని చిన్న కోడపగల్, బుర్నాపూర్ అంగన్వాడి కేంద్రాలలో బుధవారం పోషణ్ పక్వాడ్ సమావేశాన్ని నిర్వహించారు.సూపర్వైజర్ పద్మ మాట్లాడుతూ... పోషక ఆహారాలపై అవగాహన కల్పించారు.ప్రత్యేకమైన గృహ సందర్శనల ద్వారా తల్లిపాల ఆవశ్యకతను వివరించారు.తల్లి శ్రేష్టమైనవని

## ఏఐసీసీ ప్లీనరీ సమావేశాల్లో పాల్గొన్న

# ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు



ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ ఏప్రిల్ 09 గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ లో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీ,కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభ పక్ష నాయకుడు రాహుల్ గాంధీ అధ్యక్షతన పార్టీ భవిష్యత్ కార్యాచరణ,బలోపేతం, పునరుద్ధరణ లక్ష్యంగా జరుగుతున్న ఏఐసీసీ ప్లీనరీ సమావేశాల్లో రాష్ట్ర రవాణా శాఖా మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ తో కలిసి జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు.వీరితో పాటు చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ పాల్గొన్నారు.



## విద్యార్థుల సమస్యలపై పోరాడే

# విద్యార్థి సంఘం ఎన్.ఎస్.యు.ఐ

### ఎన్ ఎస్ యు ఐ నాయకులు దత్తాద్రి



**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** ఎన్ఎస్ యు ఐ విద్యార్థి సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు దత్తాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దత్తాత్రి మాట్లాడుతూ ఎన్ ఎస్ యు ఐ ఎప్పుడు విద్యార్థిని నిరుద్యోగులు పక్షాన పోరాటం చేస్తుందని, విద్యార్థులకు ఎలాంటి సమస్య వచ్చినా ముందుండి ఎన్ ఎస్ యు ఐ నాయకులు పోరాడి ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు విద్యార్థులకు అండగా నిలబడతారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ చాలామంది నాయకులు ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం నుండి రాష్ట్ర జాతీయ నాయకులుగా ఎదిగారని, కాంగ్రెస్ పార్టీలో ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి విభాగానికి ప్రత్యేక స్థానం ఉంటుందని దానికి కారణం ఎం ఎస్ యు ఐ నాయకులు విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని సమాజంలోని పలు రకాల

..మిగతా 2లో



## తప్పిపోయిన


# బాలుని అప్పగింత

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 9.** కామారెడ్డి పట్టణంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద పోతారం గ్రామం, మాచారెడ్డి మండలానికి చెందిన వల్లపు నర్సవ్వ తో పాటుగా మనమడు ఈశ్వర్,( 4)లు గల అబ్బాయిని తీసుకుని వచ్చి, ఆ అబ్బాయిని అక్కడే బస్ స్టాండ్ లో కూర్చోబెట్టి, ప్రక్కన గల షాప్ కి త్రాగడానికి జ్యూస్ తీసుకుని వద్దామనీ వెళ్ళి, తిరిగి ఒక 5 నిమిషాల తర్వాత వచ్చి చూడగా, అక్కడ కూర్చోబెట్టిన అబ్బాయి కనబడకపోయేసరికి వెంటనే పోలీస్ స్టేషన్ కి వచ్చి, జరిగిన విషయం చెప్పగా, వెంటనే స్పందించిన కామారెడ్డి పట్టణ పోలీస్ వారు బస్ స్టాండ్ లో ఉన్న సీసీటీవీ కెమెరాలు పరిశీలించి, అక్కడే బస్ స్టాండ్ వద్ద డ్యూటీ లో ఉన్న పిసి శిరీష కి అలెర్ట్ చేయగా,చుట్టూ ప్రక్కల వెతికి అశోక్ నగర్ ఎక్స్ రోడ్ వద్ద ఆ అబ్బాయిని గమనించి, అతడిని తీసుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకురావడం జరిగింది. ఆ అబ్బాయిని అతని (తండ్రి) ఆలకుంట ఎల్లయ్య మరియు అమ్మమ్మ నర్సవ్వ లకు అప్పగించడం జరిగింది.కేవలం అర్ధ గంట వ్యవధిలోనే తప్పిపోయిన అబ్బాయిని కుటుంబ సభ్యులకు అప్పగించడం తో, వారు చాలా ఆనందించడం జరిగింది..త్వరగా స్పందించిన శిరీష ను అభినందించడం జరిగింది.

# హత్య కేసులో ఒకరికి జీవిత ఖైదు

### 5000 జరిమానా

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 9.** ఆస్తి కోసం తమ్ముడిని హత్య చేసిన వ్యక్తికి జీవిత ఖైదు విధిస్తూ జిల్లా ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఏమైంది లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ తీర్పు చెప్పారు. ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం.. పిట్లంకు చెందిన షాదుల్ గ్రామంలో గల వెయ్యి గజాల ప్లాటులో తన వాటా ఇవ్వాలని తల్లి సబేరా బేగంతో గొడవ పడేవాడు. తల్లితో గొడవ వద్దని షాదుల్కు ఆయన తమ్ముడు ముజీబ్ సర్ది చెప్పేవాడు. ప్లాటు విషయంలో అడ్డు వస్తున్న ముజీబ్ ను చంపాలని షాదుల్ నిర్ణయించుకున్నాడు. 2021 మే 14న రంజాన్ సందర్భంగా ఇంటికి వచ్చిన ముజీబ్ ను షాదుల్ కత్తితో పొడిచి చంపాడు. ఈ కేసులో సాక్ష్యాధారాలను పరిశీలించిన కోర్టు నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది.





## ఇద్దరు హోటల్ యజమానులకు ఒక రోజు జైలు శిక్ష

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: సమయం దాటిన తర్వాత కూడా హోటళ్ళ వ్యాపార కార్యకలాపాలు కొనసాగించిన ఇద్దరికి ఒక రోజు జైలు శిక్ష విధించినట్లు ఒకటో టౌన్ ఎస్‌ఎచ్‌ఓ రఘుపతి తెలిపారు. నగరానికి చెందిన షా గౌస్ యజమాని షేక్ గౌస్ పాషా,ఖురేషీ హోటల్ యజమాని అన్వార్ హుస్సేన్ లను బుధవారం జిల్లా స్పెషల్ సెకండ్ క్లాస్ జడ్జీ ముందు హాజరు పరచగా వారికి ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం ఇద్దరిని జైలుకు పంపించినట్లు పేర్కొన్నారు. ఎవరైనా వ్యాపార సమయం తరువాత షాప్ లు,హోటల్ లు మరే ఇతర షాప్ లు తెరిచినచో వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కత్తితో పొడుచుకొని వ్యక్తి ఆత్మహత్య

### అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని అహ్మదుపుర కాలనీకి చెందిన షేక్ రఫత్ (45)తన ఇంటి వద్దనే మామిడి కాయలు కోసే కత్తితో పొడుచుకొని మంగళవారం ఆత్మహత్యయత్నం చేశాడు. కుటుంబ సభ్యులు జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందాడు. లేబర్ పని చేసే రఫత్ గతంలో పలు వివాదాల్లో తలదూర్చినట్లు సమాచారం. ఈమేరకు కుటుంబ సభ్యులు రెండో టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు.



## నగరంలో పోలీసుల ఆపరేషన్ చబుత్రా

### యువకుల తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నగరంలో పోలీసులు ఆపరేషన్ టప్పు చబుత్రా నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి ఐదో టౌన్ పరిధిలోని జిల్లా రోడ్డు శాంతినగర్ ప్రాంతంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. నిజామాబాద్ నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఐదో టౌన్ ఎస్సై గంగాధర్, మాక్లూర్ ఎస్సైల ఆధ్వర్యంలో 50 మంది పోలీసులు తనిఖీలు చేపట్టారు. అర్ధరాత్రి సంచరిస్తున్న యువకులను హెచ్చరించారు. 20 మంది యువకుల తల్లిదండ్రులను పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి స్టేషన్ కు తరలించారు. పాత నేరస్తుల కదలికలతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి ఆపరేషన్ టప్పు చబుత్రా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

# బ్రహ్మోత్సవాలలో భాగంగా నరనంది గరుడసేవ





రామారెడ్డి, ప్రజా జ్యోతి ఏప్రిల్ 09 రామారెడ్డి మండల కేంద్రంలోని ఉభయ ఆలయాలు శ్రీ సీతారామచంద్ర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం శ్రీ సీతారామచంద్రస్వామి వారి పల్లకి సేవ గరుడ వాహనం పై, రాజరాజేశ్వర స్వామి నరాలనంది వాహనం పై గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పల్లకిని భాజా భజంత్రీలతో, భజనలతో, భక్తులు గ్రామ ప్రజలు ఊరేగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉభయ ఆలయాల అభివృద్ధి కమిటీ చైర్మన్ రంగు రవీందర్ గౌడ్, ఉత్సవ కమిటీ సిబ్బంది. ప్రజలు, భక్తులు, స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. మహిళలు మంగళహారతులతో స్వామివారికి హారతులు అందించారు.

## విద్యార్థుల సమస్యలపై పోరాడే విద్యార్థి సంఘం ఎన్.ఎస్.యు.ఐ

మొదటి పేజీ తరువాయి...

సామాజిక,రాజకీయ అంశాలపై అవగాహన పెంచుకొని ఎక్కడైనా సమస్య ఉంటే ఆ సమస్యలపై పోరాటం చేస్తారని ఆయన అన్నారు. ఎన్ ఎస్ యు ఐ అనేది క్రమశిక్షణ కలిగిన విద్యార్థి సంఘం అని దీనిలో నిజాయితీ నిబద్ధత క్రమశిక్షణతో సమర్థవంతంగా పనిచేసినవారు జీవితంలో వారు ఏ రంగానికి వెళ్లిన అందులో రాణిస్తారని ముఖ్యంగా రాజకీయాలలోకి రావాలనుకునేవారు యుక్త వయసులోనే విద్యార్థి దశ నుండి నాయకత్వం లక్షణాలను ఎన్ ఎస్ యు ఐ నేర్పిస్తుందని ఆయన అన్నారు. దేశంలో అనేక రకాల విద్యార్థి నిరుద్యోగ సమస్యలపై ఎన్ ఎస్ యు ఐ అలుపెరగకుండా పోరాటం చేస్తుందని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థులకు నిరుద్యోగులకు మధ్య ఎం ఎస్ యు ఐ వారధి లా నుండి విద్యార్థి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించిందని ప్రస్తుతం రాష్ట్రంలో కూడా విద్యార్థులకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్యవర్తిత్వం వహిస్తూ విద్యార్థి సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ఎన్ ఎస్ యు ఐ కృషి చేస్తుందని ఆయన అన్నారు.

## గర్భిణీ స్త్రీలకు పాలిచ్చే తల్లులకు సంరక్షకులతో సమావేశం

మొదటి పేజీ తరువాయి...

పుట్టిన బిడ్డ నుండి ఆరు (6)నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని సూచించారు.బరువు ఎత్తు, కొలతలు చేశారు. గర్భిణీలు,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించి,తగు సలహా సూచనలు చేశారు.అనుబంధ ఆహార పద్ధతులు, వ్యాధి నిరోధకత షెడ్యూల్ లను (0–2 సంవత్సరాలు తనిఖీ చేశారు.మొదటి 1000 రోజుల్లో పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ అంగన్వాడీ టీచర్ జగదీశ్వరి, బాలమణి తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పిట్లం ఏప్రిల్9(ప్రజాజ్యోతి) పిట్లం మండలం తిమ్మానగర్ ప్రాథమిక వ్యవసాయ సంఘం పరిధిలోని బుధవారం తిమ్మానగర్, మార్దండ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పి ఐ సి చైర్మన్ %&% డిసిసిబి డైరెక్టర్ సాయి రెడ్డి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు.. రైతు పండించిన పంటను మార్కెట్లో విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని అన్నారు. వరి ధాన్యం ఏ గ్రేడ్ రకం ధాన్యానికి క్వింటాల్ కు రూ. 2320/– బి గ్రేడ్ రకానికి రూ. 2300/–మద్దతు ధరతో పాటు రైతులకు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకు రావాలని సూచించారు. సన్న రకం వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. అంతే కాకుండా ధాన్యం కొనుగోలు చేసిన రెండు మూడు రోజుల్లోనే ప్రభుత్వం రైతు ఖాతాలో నగదు జమ చేస్తుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం సన్న వడ్లకు ఒక క్వింటాల్ కు రూ. 500 బోనస్ ఇవ్వడంతో రైతుల రికార్డు స్థాయిలో పండించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఆఫీసర్ మురళీధర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,ఏ ఈ ఓ లావణ్య, కార్యదర్శి సత్యనారాయణ గౌడ్, రైతులు పాల్గొన్నారు

# నిరుద్యోగులకు అండగా రాజీవ్ యువ వికాసం

### దరఖాస్తుకు ఇంకా ఐదు రోజులే ...

### ఎల్లారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు

నాగిరెడ్డిపేట్,ఏప్రిల్09(ప్రజాజ్యోతి): రాజీవ్ యువవికాసం పథకం కింద ఆర్థిక సహాయం పొందేదుకు ఈ నెల 14 వరకు దరఖాస్తు చేసుకొనే అవకాశం ఉందని నిరుద్యోగ యువతీ,యువకులు దరఖాస్తు చేసుకోవాలని ఎల్లారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన రాజీవ్ యువ వికాస్ పథకాన్ని ప్రవేశపెట్టిందని,అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ఈ దరఖాస్తుకు ఇంకా ఐదు రోజులే ఉందని పేర్కొన్నారు.ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నిరుద్యోగ యువతి, యువకులందరికి రుణాల కల్పనలో తగిన ప్రాధాన్యత ఇస్తారని ధీమా వ్యక్తం చేసారు.



# పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్
# త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు



**రాజంపేట, ఏప్రిల్ 09 (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి రెండవ కుమారుడు కొణిదెల మార్క్ శంకర్ పవనోవిచ్ సింగపూర్‌లో జరిగిన ఒక అగ్ని ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా, మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, రాజంపేటకు చెందిన చిరంజీవి స్వచ్ఛంద సేవ సమితి అధ్యక్షులు బద్రి స్వామి, ఆయన భార్య శ్రావణి, కుమార్తె గగన దీపికతో పాటు కుటుంబ సభ్యులు సమేతంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. జూబ్లీహిల్స్‌లోని శ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ అభిమానులు  పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బద్రి స్వామి మాట్లాడుతూ, మార్క్ శంకర్ ఆరోగ్యం కోసం మేము ఈ ప్రత్యేక పూజలు నిర్వహించాము. ఆయన త్వరగా కోలుకొని తన కుటుంబంతో సంతోషంగా గడపాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాము," అని తెలిపారు. సింగపూర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మార్క్ శంకర్ స్థితి క్రమంగా మెరుగుపడుతోందని పవన్ కళ్యాణ్ బృందం నుంచి వచ్చిన సమాచారాన్ని ఆయన ప్రస్తావించారు.పవన్ కళ్యాణ్ తన కుమారుడి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించేందుకు సింగపూర్‌కు బయలుదేరినట్లు తెలుస్తోంది. ఈ ఘటన గురించి తెలిసిన ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు రాష్ట్రవ్యాప్తంగా మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ప్రార్థనలు చేస్తున్నారు. ఈ కార్యక్రమం స్థానికంగా విశేష ఆదరణ పొందడంతో, ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది.





## వట్లంగారి దత్తుకు బీసీ సంఘానికి ఎలాంటి సంబంధం లేదు

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం గంగాధర్

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 9.** బీసీ సంఘంనికి వట్లంగారి దత్తుకు ఎలాంటి సంబంధం లేదని బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం గంగాధర్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాన్సువాడ మండల కేంద్రానికి చెందిన  వట్లంగారి దత్తు అనే వ్యక్తి బీసీ సంఘం పేరుతో జిల్లాలోని పాఠశాలలు,కాలేజీలు,హాస్టల్  ఇతర సంస్థల్లో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్టు తెలిసిందని, అతను గత 10 సంవత్సరాల్లో ఎప్పుడూ బీసీ సంఘం కార్యక్రమంలో పాల్గొనలేదని తెలిపారు.కేవలం వసూల్లే లక్ష్యంగా తిరుగుతున్న దత్తు కి బీసీ సంఘానికి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఎక్కడైనా బీసీ సంఘం పెరు చెప్పి వసూళ్లకు పాల్పడితే తమకి సమాచారం ఇవ్వాలని,లేదా పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదు చేయాలని కోరుతున్నాం అన్నారు. త్వరలోనే బాన్సువాడ లో బీసీ విద్యార్థి, యువజన, సంక్షేమ సంఘాల కొత్త కమిటీలు వేస్తున్నామని బీసీ నాయకులు ఎవరైన ఉంటే మమ్మల్ని సంప్రదించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డా.నాగరాజ్ గౌడ్, జిల్లా అధ్యక్షులు సాప శివరాములు, విద్యార్థి సంఘం అధ్యక్షులు నీల నాగరాజు,ప్రధాన కార్యదర్శి దయాకర్, ఉపాధ్యక్షులు నిశాంత్ గౌడ్, సాయిలు,సంజీవ్, రమాకాంత్,శివ తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీకి సన్మానం

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్09(ప్రజాజ్యోతి):** ఏల్లారెడ్డి డిఎస్పీగా ఇటీవల భాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ రావుకు నాగిరెడ్డిపేటమండల కుమ్మర సంఘం అధ్యక్షులు మధు.మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా  పుష్పగుచ్చం ఇచ్చి శు భాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్బంగా డివిజన్ పరిదిలో ప్రదానంగా శాంతీభద్రతలకు ప్రాముఖ్యత నిస్తు చట్టవ్యతిరేక కర్యకలాపాలను అడ్డుకట్ట వేయాలని కోరారు.





## ఉపాధిహామీ కూలీకి గాయాలు

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్09(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులలో ఉపాధిహామీ కూలి గాయపడ్డట్లు మండల ఉపాధిహామీ అధికారి సాయిలు తెలిపారు.బుధవారం గ్రామా శివారులో నిర్వహిస్తున్న ఉపాధిహామీ పనులకు గ్రామానికి చెందిన కర్రోల్ల కవిత అనే మహిళా కూలి పనుల్లో పాల్గొనేందుకు పనులు జరుగుతున్న ప్రాంతంకు వెళ్లే క్రమంలో మామిడి చెట్టు వేరుకు తట్టి కింద పడిపోయిందని దాంతో మహిళా ముఖంపై గాయం కావడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందించినట్లు వారు తెలిపారు.

## షబ్బీర్ అలీకి మంత్రి పదవి రావాలని తిరుపతి వెళ్ళిన మార్కెట్ కమిటీ డైరెక్టర్


**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 9.** కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేత కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా ఎన్నో ఒడిదొడుకులను ఓర్చి కాంగ్రెస్ లో కొనసాగుతున్న సభ్యుడికి మంత్రి పదవి రావాలని కోరుతూ బుధవారం కామారెడ్డి మండలం విశ్వసివాడి గ్రామానికి చెందిన కామారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లోకేటి సుదర్శన్ రావు తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## రాష్ట్ర మత్స్య శాఖ చైర్మన్‌ని కలిసిన జిల్లా అధ్యక్షులు



**కామారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 09** తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ని బుధవారం మత్స్య శాఖ భవనంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గాదం సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. మత్స్యకారుల అభివృద్ధికై పలు అంశాలపై చైర్మన్ తో మాట్లాడారు. మత్స్యకారుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డిని అతి త్వరలో కలవడానికి సమావేశం ఏర్పాటు చేస్తానన్నారు.



## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారిని

### దోమపోటు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలి

**నిజాంసాగర్ ఏప్రిల్ 9 ప్రజా జ్యోతి** కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలంలోని గాలిపూర్ గ్రామంలో బుధవారం ఏఈఓ రేణుక వరి పంటను పరిశీలించారు. వరి పంటలో దోమపోటు ఉద్రతిని గమనించారు. రైతులు దోమపోటు నివారణకు తగిన యాజమాన్య పద్ధతులు మరియు బుప్రోఫెసిన్ 320 గ్రామ్స్ ఎకరానికి లేదా పైమెట్రోజైన్ 120 గ్రామ్స్ లేదా డైనోటెఫ్యూరాన్ 80 గ్రామ్స్ ఎకరానికి పిచికారి చేసుకోవాలని అన్నారు. తప్పనిసరిగా రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.



## బీఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిరావాలి

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 9** వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సదాశివనగర్ మండలంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు ఎండగట్టేందుకు సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు




## హాజీపూర్ తండాలో కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

**ఎల్లారెడ్డి ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)**ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండా గ్రామంలో చేపట్టిన ఎన్ఎస్ ఎస్ యూనిట్ -1 శిబిరం బుధవారం నాటికి మూడో రోజుకు చేరిందని ప్రోగ్రాం ఇంచార్జ్ చంద్రకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా తండాలోని రోడ్డు పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు. అలాగే మురికి నీరును శుభ్రం చేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తదితరులు ఉన్నారు.



## టీజీవో నూతన డైరీ ఆవిష్కరణ

**కామారెడ్డి ప్రజాజ్యోతి ఏప్రిల్ 09.** కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ చేతుల మీదుగా టీజీవో 2025 సంవత్సర నూతన డైరీని ఆవిష్కరించి అందజేశారు. అధ్యాపకులు సమన్వయంతో పని చేసి కళాశాల అభివృద్ధికి పాటుపడాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. కిష్టయ్య, వార్షిక సమన్వయకర్త డాక్టర్ పి. విశ్వప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బార్ అసోసియేషన్ ఎన్నికలు సంగేపు వేణు ప్రసాద్

**రాజంపేట, ఏప్రిల్ 9 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కోర్టులో జరిగిన బార్ అసోసియేషన్ ఎన్నికల్లో ట్రెజరర్ పదవికి రాజంపేట మండల కేంద్రానికి చెందిన న్యాయవాది సంగేపు వేణు ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తనపై విశ్వాసం చేసిన అసోసియేషన్ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, సంఘ గౌరవాన్ని మరింత పెంచేందుకు నిస్వార్థంగా పనిచేస్తానని వేణు ప్రసాద్ పేర్కొన్నారు. తన వద్దకు సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా అంకితభావంతో వ్యవహరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు మద్దతుగా నిలిచిన న్యాయవాదుల సంఘం సభ్యులు,




నాయకులు ఆయనకు అభినందనలు తెలిపారు. వేణు ప్రసాద్ నాయకత్వంలో సంఘం మరింత బలోపేతం అవుతుందన్న నమ్మకాన్ని వారు వ్యక్తం చేశారు.

# పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని ఐద్వా ఆధ్వర్యంలో నిరసన

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని ఐద్వా ఆధ్వర్యంలో నాగారం గోశాల వద్ద కట్టెల పొయ్యితో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 400 రూపాయలు ఉన్న గ్యాస్ ధరను దాదాపు 1100 వరకు పెంచి ఎలక్షన్ల సమయంలో 100 రూపాయలు తగ్గించి మళ్ళీ ఇప్పుడు 50 రూపాయలు పెంచడం సరికాదన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ నిత్యవసర ధరలను పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను పెంచుతూ నిరుపేదలపై రోజు రోజుకి భారాల మోపుతూ భయప్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. పెంచిన నిత్యవసర ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించకపోతే ఐద్వా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు శ్రీదేవి, రేఖ, లతా, సత్యశీల, విమల భాయ్, లక్ష్మి, రుక్కుంబాయి, కవిత, భూలక్ష్మి, శాంతాబాయి తదితరులు పాల్గొన్నారు.




# వీడీసీ అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదంతో అణచివేస్తాం

### పోలీస్ కమీషనర్ సాయిచైతన్య వెల్లడి

**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** గ్రామాభివృద్ధి కమిటీ పేరుతో గ్రామాలలో జరిగే అన్ని కార్యక్రమాలకు వారి మాటే శాసనంగా మార్చుకుని, తమ మాట వినని వారిని ఆ గ్రామం నుండి వెలివేస్తామనే గ్రామాభివృద్ధి కమిటీలపై ఉక్కుపాదంతో అణచివేస్తామని పోలీసు కమిషనర్ సాయిచైతన్య బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గత 15 సంవత్సరాల క్రితం కొన్ని గ్రామాలలో గ్రామాభివృద్ధి కోసం గ్రామభివృద్ధి కమిటీలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. గ్రామాలలో గ్రామాభివృద్ధి అవసరాలకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు పొందకుండా తమ అవసరాలను తీర్చుకోవడం కోసం గ్రామాభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసుకున్నారని అది కాలక్రమేణ గ్రామాలలో జరిగే సివిల్ తగాదాలు,భూ తగాదాలు,వివాహ సంబంధ తగాదాలు అన్నదమ్ముల తగాదాలు,భార్యభర్తల తగాదాలలో వారిని పిలిపించి,అట్టి పంచాయితీలలో వారు విననియేడలవారికి దండుగా వేసి,చట్టం చేయవలసిన పనిని వారి చేతులోనికి తీసుకుని డబ్బులు వసూల్ చేస్తున్నారన్నారు. గ్రామస్తులను పోలీస్ స్టేషన్ కు,న్యాయ స్థానాన్ని ఆశ్రయించకుండా అడ్డుకుంటున్నారని, వారి మాట విని వారిని ఆ గ్రామం నుండి వెలివేస్తామని భయబ్రాంతులకు గురి చేయడం సరైంది కాదన్నారు. గ్రామంలో డబ్బులు వసూలు చేయడానికి గ్రామాభివృద్ధి కమిటి పేరుతో బెల్టుషాపులు,కూల్ డ్రింక్ షాపులు,కిరాణ షాపు, కోడిగుడ్ల ధర పై వేలం వేయడంలో ఎవరు ఎక్కువ ధర చెల్లిస్తారో ఆ వ్యక్తి మాత్రమే ఆ గ్రామంలో ఆ వస్తువులను అమ్మేటట్లు నియమంగా పెట్టి డబ్బులు వసూళ్ళు చేస్తున్నారని, గ్రామంలో ఎప్పుడైన పంచాయితీలు నిర్వహించినప్పుడు ఇరువర్గాల నుండి డబ్బులు వసూళ్లు చేసి పంచాయితీలను నిర్వహిస్తారని, అట్టి డబ్బును విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారు. భాతర దేశంలో గల ఏ వ్యక్తి అయిన భారత ప్రభుత్వం చట్టాలను గౌరవించి ఆ చట్టాలకు లోబడే తమ కార్యకలాపాలు నిర్వహించాలన్నారు. ఎవ్వరికైన ఎలాంటి సమస్యలు వచ్చిన సంబంధిత శాఖలను సంప్రదించి ఆ శాఖ నుండి సహాయసహకారాలు పొందాలన్నారు. కాని గ్రామాభివృద్ధి కమిటి వారు వాళ్లు చెప్పిందే శాసనం అని,చట్టం అని చెప్పి ప్రజలను భయబ్రాంతులకు గురిచేసి తప్పుద్రోవ పట్టిస్తున్నారన్నారు. ఎవ్వరికైనా ఈ గ్రామాభివృద్ధి కమిటీల వలన ఎలాంటి ఇబ్బందుల వచ్చిన వారు తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్ అధికారిని సంప్రదించాలన్నారు. భవిష్యత్తులో ఎవ్వరైనా ఇలాంటి బహిష్కరణలు చేసినట్లయితే వారిపై చట్టరిత్య కఠిన మైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఎవ్వరిని కూడా ఉపేక్షించేది లేదని సీపీ హెచ్చరించారు.

